Andhra Bhoomi    Dt 27/06/15.

# ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి

## మెట్రోరైలు ఎండి ఎన్వీఎస్ రెడ్డి



శిక్షణ శిబిరంలో ప్రసంగిస్తున్న హైదరాబాద్ మెట్రోరైలు ఎండి ఎన్వీఎస్ రెడ్డి

**ఆంధ్రభూమి బ్యూరో**

హైదరాబాద్, జూన్ 26: యువత వ్యక్తిగత స్వార్థాన్ని విడనాడి ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు సాగాలని హైదరాబాద్ మెట్రోరైలు ఎండి డా.ఎన్వీఎస్‌రెడ్డి సూచించారు. అంతేగాక, మన దేశ యువత ఎన్నో అద్భుతాలు సృష్టించవచ్చునని, అందుకు కావల్సిన వనరులు మన దేశంలో పుష్కలంగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్సీ ఆధ్వర్యంలో దోమలగూడలోని రామకృష్ణమఠంలో యువతకు మూడురోజుల శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మెట్రోరైలు ఎండి ఎన్వీఎస్‌రెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో విలువలు పెంపొందించటానికి, వారు ఉన్నతమైన విలువలతో ఎదగటానికి ఈ శిక్షణ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. యువతే గాక, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత స్వార్థాన్ని విడనాడి ప్రజాప్రయోజనకరమైన పనులను అలవర్చుకోవాలన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన నిర్భయ ఘటన సిగ్గుచేటు అన్నారు. దేశంలోని మిగతా నగరాల కంటే హైదరాబాద్ నగరంలో మెట్రోరైలు పనులు వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముంబైలో నిర్మిస్తున్న మెట్రోరైలు పదకొండు కిలోమీటర్ల పనులకు ఏడు సంవత్సరాలు పడితే హైదరాబాద్ నగరంలో మాత్రం 50 కిలోమీటర్ల ప్రాజెక్టు పనులకు కేవలం మూడేళ్ల సమయం పట్టిందని తెలిపారు. నిర్మాణ పనులకు క్షేత్రస్థాయిలో అనేక రకాలైన ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వాటన్నింటినీ ఎదుర్కొంటూ పనులు ముందుకు సాగుతున్నాయన్నారు. కొన్ని మార్గాల్లో మార్పుల విషయాన్ని ప్రస్తావిస్తూ త్వరలోనే స్పష్టత వస్తుందని, అప్పటి వరకు మిగతా మార్గాల్లో పనులు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామి జ్ఞానదానంద, బోధమాయనంద తదితరులు పాల్గొన్నారు.

Andhra Jyothi                    01- 27/06/15

# యువత మత్తుపదార్థాలకు బానిసవ్వొద్దు

**• వివేకానంద స్ఫూర్తితో దేశాభివృద్ధికి కృషి చేయాలి • ప్రపంచంలో ఫాస్టెస్ట్ ప్రాజెక్టు మెట్రో రైల్ • మెట్రో మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్.రెడ్డి**

**స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత దేశాభివృద్ధి కోసం పాటుపడాలని, యువత మత్తు పదార్థాలకు బానిసవ్వొద్దని మెట్రో మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్.రెడ్డి అన్నారు. మత్తు పదార్థాల నుంచి యువకులను కాపాడుకోవాలని సెంట్రల్ జోన్ డీసీపీ, ప్రజల్లో అవగాహన పెంపొందించాలని తెలంగాణ ఐజీఎంకే సింగ్ సూచించారు. శుక్రవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని, సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు.**



మాట్లాడుతున్న ఎన్వీఎస్.రెడ్డి

కవాడిగూడ: స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత దేశాభివృద్ధి కోసం పాటుపడాలని హైదరాబాద్ మెట్రో మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్.రెడ్డి సూచించారు. శుక్రవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని రామకృష్ణమఠం వివేకానంద హ్యూమన్ ఎక్స్‌లెన్సీ ఆధ్వర్యంలో జరిగిన రెసిడెన్షియల్ యూత్ క్యాంప్ శ్రద్ధ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యువకులు మత్తుపదార్థాలకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకునే దౌర్భాగ్య పరిస్థితి నెలకొందన్నారు. పంజాబ్‌లో యువత మత్తుపదార్థాలకు బానిసై నాశనమవుతోందని, పల్లెటూర్లలో కూడా వ్యాప్తి చెందుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో చైనా దేశంలో ఏమీ లేదని, కానీ నేడు ఆదర్శంగా తయారైందని అన్నారు. యువకులకు వ్యక్తిత్వం, మంచి ఆలోచనలు ఉన్నప్పుడే అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తారని, ఆ దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశంలో నిర్భయ వంటి ఘటనలు చోటుచేసుకోవడం సిగ్గుచేటని అన్నారు.

ప్రపంచంలోఫాస్టెస్ట్ ప్రాజెక్టు మెట్రోరైల్ అని అన్నారు. హైదరాబాద్ నగరంలో 14132 కోట్లతో మెట్రోప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేస్తున్నామని ఆయన తెలిపారు. మెట్రోరైలు నిర్మాణం అన్ని వర్గా ప్రజల కోసమేనని, నిర్మాణానికి ఎన్ని అవాంతరాలు ఎదురైనా వాటిని అధిగమిస్తూ ప్రాజెక్టును పూర్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తాను పాల్గొనడం పూర్వజన్మసుకృతమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రామకృష్ణమఠం అధ్యక్షుడు స్వామి జ్ఞానదానంద, హ్యూమన్ ఎక్స్‌లెన్సీ డైరెక్టర్ బోధమయానంద, కో-ఆర్డినేటర్ మూర్తి, యువకులు పాల్గొన్నారు.

Eenadu    Dt 27/06/15



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎన్వీఎస్‌రెడ్డి

# హైదరాబాద్ మెట్రో రైలుతో దేశం గర్విస్తుంది: ఎన్వీఎస్‌రెడ్డి

## రామకృష్ణమఠంలో యువత ఆవాస శిబిరం

దోమలగూడ, న్యూస్‌టుడే: దేశం గర్వించదగిన ప్రాజెక్ట్‌గా హైదరాబాద్ మెట్రో రైలు నిలుస్తుందని ప్రాజెక్ట్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రామకృష్ణమఠంలో యువజనుల ఆవాస శిబిరం ప్రారంభించిన తరువాత ఆయన మాట్లాడారు. దేశంలోనే వేగంగా పనులు జరుగుతున్నది హైదరాబాద్‌లో మాత్రమేనన్నారు. అంకిత భావంతో పనిచేస్తూ అవాంతరాలను అధిగమిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆశించిన ప్రకారం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. అందివచ్చిన శాస్త్ర సాంకేతికతలు దేశ నిర్మాణానికి వినియోగించాలన్నారు. మానవుల జీవన విధానాలను వివేకానందుడు సులభమైన మాటలతో సూచించారని పేర్కొన్నారు. రామకృష్ణమఠం అధ్యక్షుడు స్వామి జ్ఞానదానంద, వివేకానంద మానవ వికాస కేంద్రం సంచాలకుడు స్వామి బోధమయానంద, స్వామి బ్రహ్మేషానంద తదితరులు మాట్లాడారు. ఇంజినీరింగ్, మెడిసిన్, న్యాయ విద్య లాంటి కోర్సులను అభ్యసిస్తున్న సుమారు రెండు వందల మంది విద్యార్థులు మూడురోజుల పాటు జరిగే ఆవాస శిబిరంలో చేరారు.

Nava Telangana Dt 27/06/15

# లక్ష్యం కోసం ముందుకు సాగాలి



సమావేశంలో మాట్లాడుతున్న మెట్రో ఎండి ఎన్వీఎస్ రెడ్డి

## యువతకు మెట్రో ఎండి పిలుపు

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీవితంలో ఎదురయ్యే ఓటమి, నిరాశ నిస్పృహలకు కుంగిపోవద్దని, లక్ష్యం కోసం ముందుకు సాగాలని మెట్రో ఎండి ఎన్వీఎస్.రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. 'వివేకానంద ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్' ఆధ్వర్యంలో దోమల గూడలోని రామకృష్ణ మఠంలో యువతకు మూడు రోజుల శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. శుక్రవారం ఈ శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశంలో మానవవనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా దేశంలో అధిక సంఖ్యలో యువత ఉండడం సంతోషకరమన్నారు. యువత తలచుకుంటే అద్భుతాలు సృష్టిస్తారన్నారు. అసాధ్యాలను సుసాధ్యం చేసే శక్తి యువతకే సాధ్యమన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన నిర్భయ ఘటన జరగడం సిగ్గుచేటన్నారు. ప్రపంచం మానవవనరుల విషయంలో భారత్ వైపు చూస్తుందన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. యువతలో విలువలను పెంపొందించడాని ఇలాంటి శిక్షణ శిబిరాలు దోహదం చేస్తాయన్నారు.

**మెరుగ్గా మెట్రో పనులు..**

దేశంలోని మిగతా నగరాలతో పోల్చుకుంటే హైదరాబాద్‌లో మెట్రో రైలు ప్రాజెక్టును మెరుగ్గా చేపడుతున్నామని తెలిపారు. ఇందుకుగాను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విని యోగిస్తున్నామని వివరించారు. ముంబయిలో నిర్మించిన 11 కిలోమీటర్ల మెట్రో రైలు పనులకు ఏడేళ్లు పట్టిందన్నారు. కానీ హైదరాబాద్‌లో మూడేళ్లలోనే 50 ▶ మిగతా 4లో...



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎన్వీఎస్ రెడ్డి

## లక్ష్యం కోసం ముందుకు సాగాలి

### - యువతకు మెట్రో ఎండి పిలుపు

(మొదటి పేజీ తరువాయి)

కిలోమీటర్ల మెట్రో కారిడార్‌ను నిర్మించినట్లు తెలిపారు. మెట్రో పనుల్లో అనేక సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. వాటన్నింటినీ మనోధైర్యంతో ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. మెట్రో కారిడార్ల నిర్మాణంలో కొన్ని మార్గాలలో త్వరలో స్పష్టత వస్తుందన్నారు. అప్పటివరకూ మిగతా మార్గాల్లో వేగంగా పనులు చేస్తున్నామని తనను కలిసిన మీడియా వారితో మెట్రో ఎండి అన్నారు. కార్యక్రమం అనంతరం స్వామి వివేకానంద విగ్రహానికి ఆయన పూలమాలలు వేశారు. కార్యక్రమంలో స్వామి జ్ఞానదానంద, బోధమాయనంద తదితరులు పాల్గొన్నారు.

Sakshi 27/06/15

హైదరాబాద్ | శనివారం | జూన్ | 27 | 2015
సాక్షి

# ఆత్మ సంతృప్తి కోసం పని చేయాలి

## మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

దోమలగూడ : డబ్బు సంపాదనే ధ్యేయంగా కాకుండా ఆత్మ సంతృప్తి కోసం పని చేయాలని హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన దోమలగూడ రామకృష్ణమఠంలోని వివేకానంద ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్స్‌లెన్స్ ఆధ్వర్యంలో 'శ్రద్ధ' పేరుతో నిర్వహించనున్న మూడు రోజుల వాల్యూ ఓరియంటేషన్ రెసిడెన్షియల్ యూత్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతలో సత్ప్రవర్తన తేవడానికి హ్యూమన్ ఎక్స్‌లెన్స్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తిగా యువత దేశాభివృద్ధికి తమ వంతు ప్రయత్నం చేయాలన్నారు. చైనా యువ శక్తిని సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. యువత వ్యక్తిగత స్వార్థం వీడి సమాజాభివృద్ధికి తోడ్పడాలన్నారు. శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాన్ని సామాన్యులకు అందుబాటులోకి తేవాలని కోరారు.అయితే కొందరు యువకులు మత్తు పదార్థాలకు బానిసలుగా మారి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాధించలేం అన్న నిస్పృహ తగదని, ప్రతి వ్యక్తి లక్ష్యాన్ని ఎంచుకుని దాన్ని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు. ఓటమికి కృంగిపోకుండా, దానినినాంధిగా మలుచుకోవాలని సూచించారు.


మాట్లాడుతున్న ఎన్వీఎస్ రెడ్డి

రూ.14,132 కోట్లతో అతి పెద్ద మెట్రో రైలు పనులు ప్రారంభించే ముందు ఎన్నో ఆటంకాలు ఎదుర్కొన్నామని, ఎవరి మనోభావాలు దెబ్బ తినకుండా పనులు సాగిస్తున్నామన్నారు. హైదరాబాదు మెట్రో రైలు ప్రాజెక్టు ప్రపంచంలోనే అత్యంత వేగంగా సాగుతున్న ప్రాజెక్టు అని, మూడేళ్లలోనే దాదాపు 50 కిలోమీటర్లు పూర్తి చేశామన్నారు. అసెంబ్లీ, పాతబస్తీలో అలైన్‌మెంట్ మార్పుపై అధ్యయనం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రామకృష్ణమఠం అధ్యక్షులు స్వామి జ్ఞానదానంద, హ్యూమన్ ఎక్స్‌లెన్స్ డైరెక్టర్ స్వామి బోధమయానంద తదితరులు పాల్గొన్నారు.